పార్టీలకు అతీతంగా దేవాలయాన్ని

## అభివృద్ధి చేసుకుందాం




తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 32 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 01 ఫిబ్రవరి 2025

రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీ హరి






- సమావేశాలకు ప్రతిపక్షాలు సహకరించాలి
- మీడియాతో ప్రధాని మోడీ ఆకాంక్ష




### దేశ ప్రజల ఆకాంక్షలు

# నెరవేర్చేలా బడ్జెట్

**న్యూఢిల్లీ,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు. పార్లమెంటు సమా వేశాలు ప్రారంభం అయిన సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంటు వెలుపల ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు' మోడీ చెప్పారు. కొత్త విధానాలైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మోడీ తెలిప్పారు. వివరాలు 2లో

### చెల్లని వేయినోటు

# కెసిఆర్

- తెలంగాణను అప్పలకుప్పగా చేసిన ఘనుడు
- పదేళ్లలో 7లక్షల కోట్లు అప్ప చేసి.. దనిక రాష్ట్రమని అబద్దాలు ఫామ్‌హౌజ్ జీవితంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి
- ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్ధం
- అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతా..ఎవరేం చేశారో తేలుద్దాం
- టిక్‌టాక్ లైకులతో సంబరపడిపోతున్న కెసిఆర్
- మొగిలిగిద్ద సభలో నిప్పలు చెరిగిన సిఎం రేవంత్



**రంగారెడ్డి,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయి రూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేడు...గంభీరంగా గమనిస్తున్నారట..ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు...అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ.18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం వివరాలు 2లో

### తాను కొడితే

# మామూలుగా ఉండదు

- గట్టిగా కొట్టడం తనకు అలవాటు
- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా
- అప్పడే కరెంట్ కోతలు..నీటి సమస్యలు
- ప్రాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారు
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల భేటీలో కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు

**గజ్వెల్, 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలోబీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు.



ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వివరాలు 2లో



## ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తే కఠిన చర్యలు : సజ్జనార్

**హైదరాబాద్,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** విదేశీ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ తదితర యాప్‌లకు ప్రచారం చేస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు. రాష్ట్రంలో వీటిపై నిషేధం ఉన్నా.. అవేవీ పట్టనట్లుగా సోషల్ మీడియాలో డబ్బులకు కక్కుర్తిపడి ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్లు చెప్పడంతో గ్యాంబ్లింగ్ కు అలవాటైన వేలాది మంది యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విదేశీ ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరికలు చేసింది. మీ ఇన్‌ఫ్లూయెన్స్‌తో వివరాలు 2లో

## ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జ్ మైస్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు వివరాలు 2లో




## ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టొద్దు: మంత్రి బండి సంజయ్

### గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి







## గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రి

- అట్టహాసంగా సిఎం రేవంత్ శంకుస్థాపన

**హైదరాబాద్,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భూమిపూజ చేసారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,ఎం ఎల్ ఏ దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రి...2 వేల పడకల సామర్థ్యం తో ఆస్పత్రి నిర్మాణం ..కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నేలా నిర్మాణం చేపడతారు.

### కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి

# అసెంబ్లీకి రావాలి

- పిట్టలదొర మాటలు కట్టిపెట్టి ప్రజల్లో తిరగాలి
- సమస్యలు తెలుసుకుని మాట్లాడితే సమాధానం చెబుతాం
- కెసిఆర్ గంభీర వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నామని మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఫామ్ హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా.. లేక అసెంబ్లీకి వస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీకి రాకుండా ఎక్కడికి పోతాడో చూద్దామని అన్నారు. అసెంబ్లీకి వస్తే అప్పుడు మాట్లాడతామని అన్నారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ ఏడాది కాలంలో నల్గొండ, కరీంనగర్ బీఆర్ఎస్ సభల్లో కూడా.. ఈరోజు మాదిరిగానే గంభీర ప్రకటనలే చేశారు. ఆ తర్వాత ఏమయ్యారో అందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ ముఖం చూడని వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, తానున్నానని చెప్పుకోవడానికి తుపాకీ రాముడిలా, పిట్టల దొర మాదిరి మాట్లాడుతున్నారని వివరాలు 2లో

## ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తే కఠిన చర్యలు : సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి)

గ్యాంబ్లింగ్‌కు అమాయకుల జీవితాలు బలి చేయొద్దని హెచ్చరించింది. కేంద్ర ఆదేశాలను టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తాజాగా ట్వీట్ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లు యెన్సర్లపై కేంద్ర ప్రభుత్వం గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. యువతను ఆన్‌లైన్ పందేలు, జూదం వైపు పురిగొల్పితే వినియోగదారుల రక్షణ చట్టం–2019, ఐటీ చట్టం– 2000 సెక్షన్ 79 ప్రకారం నేరమని హెచ్చరించింది అని సజ్జనార్ పేర్కొన్నారు. అయినా కొంత మంది ఇన్‌ఫ్లూయెన్సర్లు తమ స్వలాభం కోసం ఇష్టారీతిన ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తుపెట్టుకోండి మీరంతా శిక్షార్హులు. మాకు లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు.. మేం ఏం చేసిన నడుస్తుందని అనుకుంటే పొరపాటే. సమాజ శ్రేమస్సును దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేయడం ఆపం డి. స్వార్థానికి పోయి అమాయకుల ప్రాణాలకు బాధ్యులు కాకం డిఅని సజ్జనార్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు తేల్చి చెప్పారు.

## వాషింగ్టన్ డిసి విమాన ప్రమాదం

### - తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికాలోని వాషింగ్టన్ డీసీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగిన ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీకొని, నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో 67 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 'వాషింగ్టన్ డీసీలో జరిగిన ఘోర ప్రమాదంలో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం నన్ను ఎంతో బాధించింది. మృతులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా. అమెరికా ప్రజలకు సంఘీభావంగా నిలబడతాం' అని మోదీ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరిన పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం వాషింగ్టన్ (చిజీబరతినిణబినీని) సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమైంది. ఈక్రమంలోనే రక్షణశాఖకు చెందిన సికోర్స్కీ హెచ్–60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉండగా.. హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు. ఈ ఘటనలో వీరంతా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు.

## రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. పార్లమెంట్ వెలుపల రాష్ట్రపతి ప్రసంగంపై అభిప్రాయం చెప్పాలని మీడియా సోనియాను కోరగా అందుకు ప్రతిస్పందన 'పూర్ థింగ్. ప్రసంగం చివరికి వచ్చే వరకు రాష్ట్రపతి బాగా అలసిపోయారు' అని వ్యాఖ్యానించారు. సోనియా వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. ఆమె క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.అదే సమయంలో రాహుల్ గాంధీ వెంటనే జోక్యం చేసుకుని 'బోరింగ్, నో కామెంట్స్, చెప్పిందే పదేపదే చెప్పారు' అన్నారు. కాగా బిజెపి అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి. నడ్డా దీనిపై ప్రతిస్పందిస్తూ 'రాజ్యాంగపు అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిపై ఇలాంటి అవమానకర వ్యాఖ్య చేయడం ఆక్షేపణీయం' అన్నారు. ఎఐసిసి చీఫ్ ఖర్గే స్పందిస్తూ సోనియా వ్యాఖ్యలను బిజెపి, ఆ పార్టీ అనుకూల మీడియా వక్రీకరించిందని తిప్పికొట్టారు.

## దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోడీ విజ్ఞప్తి చేశారు. జనవరి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 16 బిల్లులను ప్రవేశపెట్టాలని చూస్తోంది. వీటిల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుతోపాటు పలు బిల్లులను ప్రభుత్వం పెట్టనుంది. బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని భరోసా ఇచ్చారు. అలాగే పదేళ్ల కాలంలో పార్లమెంట్ సెషన్‌కు ముందు ఈసారే విదేశీ జోక్యం కనిపించలేదని విపక్షాలకు చురకలు అంటించారు.'పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలి. ఈ వార్షిక పద్దు ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుంది. భారత్ అభివృద్ధి లక్ష్యంతో మిషన్ మోడ్‌లో ముందుకెళ్తున్నాం. ఇన్నోవేషన్, ఇన క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నాం. కొత్త విధానాల పైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. పార్లమెంటులో చరిత్రాత్మక బిల్లులు ప్రవేశపెడుతున్నాం. పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరుగుతుందని, ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నాను' అని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు.

## చెల్లని వేయినోటు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెబుతారని నమ్ముతుంటే, ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజం చెప్పాలి. అసెంబ్లీకి రమ్మని, రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు.ఆయన గంభీరంగా చూస్తున్నడట.. ఎవరిని చూస్తున్నావ్? అచ్చోసిన ఆబోతుల్లా కొడుకు, అల్లుడిని ఊరిమీదకు వదిలిండు. జహంగీర్ పీర్ దర్గాకు, వేములవాడ రాజన్నకు నిధులు ఇస్తానని మోసం చేసినవ్.. పాలమూరును ఎరవేసి ఎండబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. మాప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ జరిగింది, రైతు భరోసానూ ఇస్తున్నం.. మార్చి 31 లోగా రూ.10 వేల కోట్లు రైతు భరోసా వేస్తాం.. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం.. మొదటి ఏడాదిలోనే 55142 ఉద్యోగ నియామకాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. నీ నాయకత్వంపై నీకు నమ్మకం ఉంటే అసెంబ్లీకి రా.. కొడితే బలంగా కొట్టడం సంగతి పక్కకు పెడితే సరిగ్గా నిలబడటం నేర్చుకో.. ట్విట్టర్‌లో ఈయనకు లైకులు ఎక్కువ వచ్చాయని చెప్పుకుంటుండు.. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన సోషల్ మీడియాలో లైకులు వచ్చాయని చెప్పుకుంటుండు అంటే ఆయన మానసిక స్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి.. కేసీఆర్ ముందు నీ కొడుకును, అల్లుడిని దారిలో పెట్టుకో.. బీసీ కులగణన, మాదిగ వర్గీకరణపై ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ పెడుతున్నాం.. పొంకనాలు కొట్టుడు కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రా మాట్లాడుకుందాం.. ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ కు ప్రజలతో బంధం తెగిపోయింది.. కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి నోటు.. కేసీఆర్ మమ్మల్ని అభినందించడానికి నీకు మనసు రాకపోతేఫామ్‌హౌస్‌లోనే పడుకో' అని సీఎం వ్యాఖ్యానించారు.

## తాను కొడితే మామూలుగా ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు. 'రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగినట్లైంది. తెలంగాణకు ఇదో మంచి గుణపాఠం. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారు. రైతు భరోసా ఇస్తారో.. లేదో. ఇచ్చినా కూడా మోసమే.. ఎన్నికల కోసమే ఇస్తారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెడితే.. భారాస ప్రభుత్వం కావాలని ఓట్లు వేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. ఫాం హౌస్... ఫాం హౌస్ అని అంటారు. ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయి? కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వకోమందాం. కచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమే. అందులో అనుమానం ఏమీ లేదు' అని కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హరీస్ రావు, ఎమ్మెల్యేలు సునీతా మహేందర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎద్దేవా చేశారు.13 నెలల పాటు ఫామ్ హౌస్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదన్నారు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలని చెప్పారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని అన్నారు. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదని.. ఫామ్ హౌస్ దాటలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా రాలేదని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజల్లోకి రాలేదని చెప్పారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని విమర్శించారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ కు ఓటేశారని కేసీఆర్ వ్యాఖ్యలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలన్నా.. ప్రజాతీర్పు అన్నా కేసీఆర్‌కు ఏనాడూ గౌరవం లేదని చెప్పారు. పదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు ఓడిపోయిన తర్వాత ఈ రోజు వరకు కూడా కనీసం కృతజ్ఞత తెలపలేదని చెప్పారు. ప్రజాతీర్పును శిరసావహిస్తున్నామని కూడా ప్రకటించలేదని మండిపడ్డారు. 'ప్రజలు ఏదో నమ్మి ఓటేశారని అంటున్నావు. వాస్తవాలు గ్రహించి నీ గడీల పాలన వద్దనుకుని ప్రజలు నిన్ను నీ కుటుంబాన్ని ఛీత్కరించారు. పథకాలు అమలు కాలేదని ఫామ్ హౌజ్‌లో కూర్చొని మాట్లాడటం కాదు. ఇప్పటికైనా ప్రజల్లోకి రావాలనే మేమంటున్నాం. అసెంబ్లీ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదే పదే ఆహ్వానించారు. 80 వేల పుస్తకాలు చదివినారన్నారు. మీ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని అసెంబ్లీకి రమ్మంటే ఎందుకు రాలేదు. 2020 రెవెన్యూ చట్టం దేశానికే ఆదర్శమని ప్రకటించిన మీరు భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిననాడైన అస్సెంబ్లీకి వస్తారని ఆశించాం. నీ ఫామ్ హౌజ్‌కు కరెంటు కోతలెక్కడివి. లెక్కలు తీద్దామా. ఏ రోజు ఎంత కరెంటు సరఫరా అయింది. ఎంత సరఫరా అవుతుంది. నీ ఫామ్ హౌజ్‌కు నీ÷–లళెక్కడివి. రైతు భరోసా ఇచ్చిందే మేము. రాష్ట్రంలో ఉచిత కరెంట్ తెచ్చిందే కాంగ్రెస్. చరిత్ర ప్రజలకు తెలియదా. నీవంటున్న గురుకులాలను సందర్శిద్దామా. మాతో వస్తారా. నీవెక్కడికంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అ÷–దదె గదుల్లో పెట్టి విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేసిన మీరా మాట్లాడేది. రైతుల రుణమాఫీ కోసం రూ.20 వేల కోట్లు ఇచ్చిన సంగతి కళ్లకు కనిపించడం లేదా..? అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా. .? ఏదైనా మాట్లాడితే దానికొక ప్రాతిపదిక ఉండాలి. ముస్లింలను కాంగ్రెస్ వాడుకుంది అంటున్నావు. వాడుకుని వదిలేసే చరిత్ర కేసీఆర్‌ది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

## గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి

**హైదరాబాద్,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది.




మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వి.నరేందర్ రెడ్డికే మద్దతు ఉంటుందని ఖరారు చేసింది. ఈ మేరకు శుక్రవారం ఏఐసీసీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో 42 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. దాంతో పాటు ఆరు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 3.41 లక్షల గ్రాడ్యుయేట్ ఓట్లున్నాయి. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు ఈ ప్రాంతం కంచుకోటగా ఉండగా.. తాజాగా ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండటం హాట్ టాపిక్‌గా మారింది.తెలంగాణలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ స్థానంతోపాటు మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏకకాలంలో ఒకే సమయంలో రెండు ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టి.జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘోత్తంరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరు ఇరువురి పదవీకాలం మార్చి 29వ తేదీన ముగియనుంది. భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్‌ను అనుసరించి ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్‌నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానున్నది. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణ, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడిస్తారు.

## ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?" అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావు సహా పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. దీనిపై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తెల్లం, కడియం, దానంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ కనీసం నోటీసు ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టొద్దు:మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సాకుతో రైతు భరోసా పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. రైతు భరోసా పథకం కొనసాగుతున్న పథకమే అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించినవి అయినందును ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశాలు కూడా లేవని తెలిపారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపిందుకు కూడా సిద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణమే అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి రైతు భరోసా సహా ఇటీవల ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణ లబ్దిదారులను వెంటనే ఎంపిక చేసి మంజూరు చేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల సంఘం కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే తాము ఊరుకోబోమని ఆ ప్రకటనలో బండి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అభ్యంతరం చెబితే అఖిల పక్షంతో కలుద్దాంఒకవేళ ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తే అఖిలపక్షంతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైసలు జమ చేసేందుకు అనుమతి తీసుకుందామని తెలిపారు. ఇప్పటికే ఏడాది పాటు రైతు భరోసా నిధులు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, వీరిలో 40 వేల మందికి మాత్రమే మంజూరు చేసి మిగిలిన 99 శాతం మంది పేదల కడుపు కొట్టడం అమానవీయమని ఆ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.**రైతు భరోసా మంజూరులోనూ ఇబ్బంది పెట్టారు..** అలాగే వ్యవసాయ భూమిలేని 10 లక్షల మంది కూలీల కుటుంబాలకు వారి బ్యాంకు ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం కేవలం 20,336 మంది ఖాతాల్లోనే డబ్బులు జమ చేసి, మిగిలిన 9,79,000 మందికిపైగా కూలీలకు జమ చేయకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల కోసం అందిన 70 లక్షలకు పైగా దరఖాస్తుల్లో దాదాపు 40 లక్షల మంది పేదలు ఇండ్లకు అర్హులని తేలితే ఇప్పటి వరకు 72 వేల 406 మందికి మాత్రమే ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి, మిగిలిన వారిని ఎంపిక చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. తక్షణమే ప్రతి ఒక్క లబ్దిదారుడికి రైతు భరోసా సొమ్ము వేయడంతోపాటు మిగిలిన మూడు పథకాలకు సంబంధించి లబ్ది చేకూర్చే ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్

# రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి






**హనుమకొండ, జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన మారుతీ ఆగ్రో ఇండస్ట్రీ రైస్ మిల్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి రైస్ మిల్లును ప్రారంభించారు. మిషనరీని పరిశీలించి పని తీరును మిల్లు యజమానిని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి


- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన ప్రైవేటు జూనియర్ కాలేజ్ అసోసియేషన్ సభ్యులు





**హనుమకొండ, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు కలసి వినతి పత్రం అందజేశారు. ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగింది అని, దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెంతల అశోక్ రెడ్డి, జక్కుల రాజు, సురేందర్ రెడ్డి, కందకట్ల నరేందర్, ఐలి కర్ణాకర్, సందీప్, చంద్రమౌళి, మురళి, దబ్బట మహేష్, తిరుపతి రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ డే 2.5 రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**జగిత్యాల, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ క్యాన్సర్ డే ఫిబ్రవరి 4న సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ మరియు జగిత్యాల ప్రసూతి, స్త్రీ జననేంద్రియ సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన 2.5 రన్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నది. జగిత్యాల వివేకానంద మినీ స్టేడియం, పాత బస్టాండ్ నుండి తహసిల్ చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా IMA హాల్ వరకు ర్యాలీని నిర్వహిస్తున్నట్టు వైద్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం వివేకానంద మినీ స్టేడియం,SKNR డిగ్రీ కళాశాల లో వాకర్ అసోసియేషన్ సభ్యులతోపాటు స్థానికులకు క్యాన్సర్ డే కార్యక్రమంలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు, క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కోసం కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా క్యాన్సర్ సంబంధిత మరణా లలో భారతదేశం రెండో స్థానంలో ఉందని వైద్యులు తెలిపారు 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల గల ఆడపిల్లలకు రెండు మోతాదులలో టీకా ఇవ్వడం జరుగుతుందని మరియు 26 సంవత్సరాలు వరకు టీకాను తీసుకొని క్యాన్సర్ వ్యాధి నుండి రక్షణ దొరుకుతుందని తెలిపారు ఈ సందర్భంగా HPV వ్యాక్సిన్ ద్వారా సర్వేకల్ క్యాన్సర్ నీ ప్రజల అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు, చిన్న వయసులోనే టీకా తీసుకోవడం ద్వారా ఈ వైరస్ ను తద్వారా కలిగే క్యాన్సర్ ను రాకుండా నిరోధించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం మోహన్ రెడ్డి ,డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ,డాక్టర్ ఏ శ్రీనివాస్ ,డాక్టర్ వి రజిత ,, డాక్టర్ వి శ్రవణ్ ,డాక్టర్ సిహెచ్ రమేష్, డాక్టర్ కె ప్రవీణ్, డాక్టర్ డాక్టర్ జి సంతోష్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి డాక్టర్ కె. సుధీర్ కుమార్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వర్గీకరణ అమలు చేయకుంటే అంబేడ్కర్ విధానాన్ని వ్యతిరేకించినట్లే..!

- ఎస్సీ వర్గీకరణపై కమిటీల పేరుమీద కాలయాపన చేస్తున్న ప్రభుత్వం!



**హనుమకొండ, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏబీసీడీ వర్గీకరణ చేయకుంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విధానాన్ని వ్యతిరేకించినట్లే అని మాజీ ఎమ్మెల్యే రాజయ్య ధ్వజమెత్తారు. శుక్రవారం హనుమకొండ బాల సముద్రం రోడ్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మీడియా సమావేశం నిర్వహించారు.రాజయ్య మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ముందు ఏమో మాదిగ వాళ్ళకి నా మద్దతు అంటూ వెనుక నుండి మాల వాళ్లను ముందుకు తోస్తున్నాని ఆరోపించారు. అసెంబ్లీలో నిండు సభ సాక్షిగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్నామని చెప్పి ఇప్పుడు కమిటీల పేరుమీద కాలయాపన చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేసి ఎక్కువ శాతం జనాభా కలిగిన మాదిగలకు న్యాయం జరిగేలా చూడాలని, ఎస్సీ వర్గీకరణ జరిగితే తన సీఎం పదవి పోతుందేమో అని రేవంత్ రెడ్డి భయపడుతున్నాడు, ఎందుకంటే పైన క్యాబినెట్ నుండి ఇక్కడ క్యాబినెట్ వరకు అందరూ మాలలే ఉండేసరికి ఆయనకు పదవి భయం పట్టుకున్నదన్నారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ జరగకపోవడం వలన మొన్న ప్రకటించినటువంటి టీచర్ల పోస్టులలో, ఎంబిబిఎస్ సీట్లలో అత్యధిక శాతం సీట్లు మాలలకే దక్కాయి. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన మనసు మార్చుకుని ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన ప్రకటన చేయకపోతే రాబోవు కాలంలో మాదిగలంతా ఏకమై తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# యాదవ సోదరులు అన్ని రంగాల్లో రాణించాలి

- గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్ రవీందర్ యాదవ్
- 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్









**హనుమకొండ, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** గొల్ల కురుమలు రాజకీయంగా ఆర్థికంగా, ఉద్యోగ, వ్యాపార రంగాలతో పాటు, గొల్ల కురుమలు అన్ని రంగాలతో అభివృద్ధి చెందాలని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న డైరీ, నూతన సంవత్సర – 2025 క్యాలెండర్ ను జిఎంపిఎస్ సంఘం నేతలతో కలిసి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘమా ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగిందని, ఈ సంఘం యాదవుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారికి అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. అదే విధంగా జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ.. GMPS సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని, అందులో భాగంగానే శుక్రవారం కార్పొరేటర్ రవీందర్ యాదవ్ చేతుల మీదుగా డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. డైరీలో గొర్లకు, మేకలకు సంబంధించిన సమస్త సమాచారం డైరీలో ఉందని, గొర్లు, మేకలు రోగం వస్తే, వాటికి ఏ నెలలో మందులు వాడాలో పొందుపరిచామన్నారు. గొర్రెలు, మేకలు పెంపకం దార్ల సంఘం గత 25 ఏళ్ల నుండి యాదవుల హక్కుల కొరకు, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల నగదు బదిలీ చేయాలని, గొర్ల కాపరులకు రూ. 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, గొర్లకు ఇన్సూరెన్స్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా నాయకులు దాసరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, జిల్లా నాయకులు భాషాపోయిన కుమారస్వామి, సంఘం మండల నాయకులు మాదరబోయిన రమేష్, మండల నాయకులు తిట్టే మల్లేశం, వృత్తి సంఘం నాయకులు జంపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుజిలితండా పాఠశాలకు ఫ్యాన్ల బహూకరణ..

**సీరోలు, జనవరి31.(పిసిడబ్లూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు శివారు గుజిలితండా ప్రాథమిక పాఠశాల ఇటీవల పునః ప్రారంభం కావడంతో హైదరాబాద్ కు చెందిన వ్యాపారవేత్త సూరిశెట్టి అనిత వాసు దంపతులు పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం రూ 6 వేల రూపాయలను పంపించారు దాంతో వారి బంధువైన సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు పాఠశాలకు కావలసిన ఫ్యాన్ లు బహూకరణ చేశారు.పిల్లలు ఆరుబయట కూర్చోవడానికి మ్యాట్ లు త్వరలో అందిస్తామని తెలిపారు . ఇంకా పిల్లలకు ఏదైనా అవసరం ఉంటే తప్పకుండా ఆర్థిక సహాయం చేస్తానని సూరిశెట్టి అనిత వాసు లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి.సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా.బేగావతు తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడాన్య సుమన్.కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్పరపల్లి వెంకన్న.జాటోతు శ్రీను తండ



# జాతి ఔన్నత్యానికి చిహ్నం పద్మశ్రీ



**పరకాల, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం అనేది యావత్ మాదిగ జాతి ఔన్నత్యానికి చిహ్నంగా గౌరవిస్తున్నామని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమాల పితామహుడు పోరాటాల పురిటిగడ్డ ఓరుగల్లులో జన్మించడం మాదిగ జాతికి గర్వకారణమని పద్మశ్రీ అవార్డు ఇచ్చిన సందర్భంగా పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి కవులు కళాకారులు అనుబంధం సంఘాల మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాదిగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోకిల రవి మాదిగ, డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు ఫైరింగ్ ప్రాక్టీస్



**జగిత్యాల, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలో పని చేస్తున్న పోలీసులకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ లో శుక్రవారం ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు. వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను ఎస్పీ అశోక్ కుమార్ సందర్శించారు. ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ శిక్షణలో డీఎస్పీలు రఘు చందర్, రాములు, రంగ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ కోపరేటివ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణ



**జగిత్యాల, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కోఆపరేటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాన్ గెజిటెడ్ డైరీని జగిత్యాల జిల్లా సహాధికారి సిహెచ్ మనోజ్ కుమార్ కలెక్టరేట్ లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘునందన్, జగిత్యాల డిప్యూటీ రిజిస్ట్రార్, నాన్ గెజిటెడ్ బాధ్యులు, సహకార ఉద్యోగులు కలిసి నూతన డైరీని ఆవిష్కరించారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్న ఎంసికె లైబ్రేరియన్ మొహమ్మద్ యూసుఫ్

**కరీంనగర్ టౌన్, జనవరి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్న (MCK) మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ లైబ్రేరియన్ మొహమ్మద్ యూసుఫ్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి మాట్లాడుతూ.. కరీంనగర్ మున్సిపాలిటీలోని లైబ్రరీలో చేసినటువంటి సేవలకు గాను లైబ్రేరియన్ మొహమ్మద్ యూసుఫ్ కు ఉత్తమ ఉద్యోగ అవార్డును ప్రదానం చేయడం జరిగిందన్నారు,



## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**తిమ్మాపూర్,జనవరి 31(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం నుస్తూలాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి తిరుపతిరెడ్డి రామకృష్ణకాలనీ మాజీ ఎంపిటిసి గుజ్జుల భారతి తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పొన్నాల అజయ్ మరియు సాయిల్ల లక్ష్మయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

## హెూటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్...






**కరీంనగర్ టౌన్, జనవరి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు కరీంనగర్ లో మానేరు చేపల విందు హెూటల్ ప్రారంభోత్సవం లో పాల్గొని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించిన తే సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. మంచి నాణ్యత, శుభ్రతను పాటించి వ్యాపారంలో ఉన్నతంగా రాణించాలని హెూటల్ నిర్వాహకులకు తెలియజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమానికి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్...

**కరీంనగర్,జనవరి31(పీసీడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజున ఎస్ఆర్ఆర్ కాలేజీ నుంచి సర్కస్ గ్రౌండ్ వరకు రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీటీసీ పురుషోత్తం, డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా డీటీవో లక్ష్మణ్, ఎంవీఐలు రవికుమార్, వంశీధర్, ఏఎంవీఐలు హరిత యాదవ్, స్రవంతి, ఆర్టీసీ, ఎక్సైజ్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, సిబ్బంది, పలువురు వాహనదారులు, ఎన్ సీ సీ కేడేట్లు పాల్గొన్నారు.



## ఉత్తమ జర్నలిస్టుకు ఘన సన్మానం

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి



**చిట్యాల, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ప్రజాపక్షం దినపత్రిక జర్నలిస్టు రాష్ట్ర అవార్డును అందుకున్న సందర్భంగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల ప్రెస్ క్లబ్‌లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా గూట్ల తిరుపతిమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధాగా వ్యవహరించే జర్నలిస్టు ఐలన్న ఉమ్మడి వరంగల్ జిల్లా మారుమూల ప్రాంతం గోపాలపురంలో పుట్టి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలికితీస్తూ పేద ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ అనేక సమస్యలను వార్తల పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు సేవలు అందించి పత్రికా రంగంలో ఎదిగి రాష్ట్ర అవార్డు ను అందుకోవటం చిట్యాల మండల ప్రజల అదృష్టంగా భావిస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య , మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య చిట్యాల మండల యూత్ చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్.శిలపాక రాజేందర్ వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య చిట్యాల యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్లంరాజు నాయకులు బుర్ర మల్లేష్ గోల్కొండ నాగరాజు అందుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి

● నిర్వహణ : మాల సంక్షేమ సంఘం నేతలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జనవరి 31,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అర్జీకే కాలనీలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివంగత ఉద్యమ కెరటం, మహా విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ 77 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం మాట్లాడుతు గద్దర్ కు ఎన్నో అవార్డులు తీసుకునే అవకాశాలు ఉన్నప్పటికి వాటన్నింటినీ తోసిపుచ్చారని, ప్రజలు అతన్ని గొప్పగా ప్రజా యుద్ధ నౌకా అనే అవార్డు ద్వారా పిలుస్తారని ఆ గౌరవం ఒక్క గద్దర్ కు మాత్రమే దక్కుతుందనీ కొనియాడారు. అనంతరం అమరహే గద్దర్ అన్న అమరహే గద్దర్ అన్న అని నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోతే రాజేంద్ర ప్రసాద్, మాజీ అధ్యక్షురాలు పాడుగుల రూపా చంద్రమౌళి, సంఘం సభ్యులు వేంకటేశ్వర రావు, దుబాయ్ రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## టివైపిఎస్ నెన్నెల మండల అధ్యక్షునిగా ఉండాడి అశోక్ నియామకం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా,నెన్నెల మండల కేంద్రంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మండల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య హాజరైనారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగ ఎన్నిక చేసి నియమక పత్రాలు అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య మాట్లాడుతూ ఎరుకల కులస్తులు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశలో కృషి చేయాలన్నారు.ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ఎరుకల కులస్తులందరికి అందజేయాలని కోరారు. అనంతరం నెన్నెల మండల కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా ఉండాడి అశోక్,ఉపాధ్యక్షునిగా ఉండాడి రాకేష్ లతో పాటు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ఎరుకల జాతి చైతన్యం కోసం ఎరుకల ప్రజా సమితి నిర్మాణం కోసం, సమస్యల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎరుకల మహిళా విభాగం బలోపేతం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఉండాడి రవి,మహిళ నాయకురాలు జగన్నాధుల సత్యక్క, జగన్నాధుల శిరీష, జగన్నాథుల స్వప్న,నాయకులు ఉంద్రాల సంతోష్, జగన్నాధుల ప్రభుదేవ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మస్జిదే మహిముదియాలో ఆధ్యాత్మిక సదస్సు..

● నేడు మౌలానా అర్షద్ అలీ ఖాస్మి కరీంనగర్ రాక...

**కరీంనగర్, జనవరి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని కారఖాన గడ్డ హుస్సేనీపురాలోని మస్జిదే మహిమూదియాలో శనివారం ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించనున్నట్లు మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియోద్దీన్ తెలిపారు. ఈకార్యక్రమానికి మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్ట్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి మౌలానా అర్షద్ అలీ హాసిని ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారని వివరించారు. ఫిత్ నో సే అప్ నే ఈమాన్ కి హిఫాజత్ కై సే కరే అంశంపై ఈ ఆధ్యాత్మిక సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక సదస్సు మగ్రిబ్ నమాజ్ ముగిసిన వెంటనే హుస్సేనీపుర మస్జిద్ మహిమూదీయాయా లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఆధ్యాత్మిక సదస్సుకు నగర ముస్లిం సమాజం పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





## గురుకుల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి సేవలు అభినందనీయం

● ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య



**చిట్యాల, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలో సోషల్ వెల్ఫర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి గారికి 2 సార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్బంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగమ్ముల రాజేందర్ అద్యక్షతన శాలువ తో సన్మానం చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచారం కార్యదర్శి పుల్ల మల్లయ్యమాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా చిట్యాల గురుకులం వెలుగు పాఠశాలకు ప్రిన్సిపాలగా గోల్కొండ బిక్షపతి చేస్తున్న సేవలు గుర్తించి 2సార్లు అవార్డు రావడం గొప్ప విషయం అని కొనియాడారు ఈ కార్యక్రంలో ABSF జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుర్రం తిరుపతి, గుర్రం రాజమౌళి, పాముకుంట్ల చందర్ కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గయాసుద్దీన్‌కు పదవి విరమణ వీడ్కోలు: ముజాహిద్ హుస్సేన్..



**హుజురాబాద్,జనవరి31(పీసీడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజు హుజురాబాద్ పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేయుచున్న సయ్యద్ గయాసోద్దీన్ ఈరోజు పదవి విరమణ చేసిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని మురాద్ నగర్ లో నివసిస్తున్న చిన్ననాటి మిత్రుడు సయ్యద్ గయాసోద్దీన్ ను మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పూలదండలతో శాలువాలతో స్వీట్లు తినిపించి భారీ ఎత్తున పదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయులు పెన్షనర్లు, కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ సయ్యద్ గయాసుద్దీన్ మొట్టమొదటి అంబాల గ్రామంలో హై స్కూల్ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పదవి బాధ్యతలు చేపట్టి అనంతర కరీంనగర్ జిల్లా పరిషత్తులు మరియు హుజరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దాదాపు 27 సంవత్సరాలుగా నీతి నిజాయితీతో మంచి గుర్తింపు పేరు సంపాదించుకున్న నా చిన్ననాటి మిత్రుడు ఈరోజు పదవి విరమణ చేయటం చాలా అదృష్టం అని ఎన్నో సంవత్సరాలు ఎన్నో రకాలుగా ఎన్నో మంచి పనులు తాను చేసిన సేవలను గుర్తిస్తూ కష్టపడి ఇంత మంచి పేరు సంపాదించి ఇంత మంది సమక్షంలో పదవి విరమణ పొందటం చాలా అదృష్టం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు అనంతరం తన చిన్ననాటి మిత్రుడు సయ్యద్ గయాసుద్దీన్ కు భారీ ఎత్తున సన్మానం చేసి పదవి విరమణ చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పదవి విరమణ చేసిన అనంతరం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లో సభ్యత తీసుకొని అక్కడ పదవి విరమణ చేసిన తోటి ఉద్యోగులందరికీ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని సయ్యద్ గయాసుద్దీన్ కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు మహమ్మద్ అఫ్సర్ మహమ్మద్ సలీం మహమ్మద్ జానీ పాషా మహమ్మద్ అబ్దుల్ ఎం ఏ అజీజ్ మీర్జా అఫ్జల్ బేక్ మహమ్మద్ మజారుద్దీన్ మహమ్మద్ ఖాజా పాషా మొహమ్మద్ మహమ్మద్ ఖాన్ సయ్యద్ ఫయాజుద్దీన్ ఎండి అమీన్ ఖాన్ మహమ్మద్ అహ్మద్ ఖాన్ మహమ్మద్ మాబుల్ హుస్సేన్ సయ్యద్ మఖసూద్ మహమ్మద్ బాబే అజ్మతుల్లా ఖాన్ మహమ్మద్ నాజూర్ హుస్సేన్ చాంద్ మహమ్మద్ సలీం సయ్యద్ సలీం మహమ్మద్ రజాక్ మహమ్మద్ అజీజ్ మహమ్మద్ ఖాద్రి సుధాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌నీ వెంటనే సస్పెండ్ చేయాలి

● ఉపాధి హామీ పనులు అవకతవకలపై

జిల్లా కలెక్టర్, మండల ఎంపీడీవోకు పిర్యాదు

**కురవి,జనవరి31(పీసీడబ్ల్యూ న్యూస్):** మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని ఉపాధి హామీ అవకతవకలు పై కురవి మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలోని షేరి కొండలరావు,ఉర్లిగొండ మనోజ్ కుమార్ మాట్లాడుతూ... ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అయినాల మైసయ్య ఉపాధి హామీ పనులు చేపించి మాస్టర్ లోని అవకతకలు చేస్తూ పనిచేసిన కూడా హాజరు వేయకుండ ఒక తెల్ల కాగితంపై పనిచేసిన వారి సంతకాలు తీసుకొని వారికి వచ్చే పని పైసలు ఇష్టం ఉన్నట్టుగా దోచుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా ఎండాకాలంలోనే ఉపాధి హామీ పని మా గ్రామం నుండి మా శ్రమని దోచుకుంటున్నారని మండిపడ్డారు. దీనిపై కలెక్టర్ కి, సంబంధించిన అధికారులుకి పిర్యాదు చేశామని, వెంటనే వారిని పరిశీలించి పరిణామంలోనికి తీసుకొని సస్పెండ్ చేయాలని మా గ్రామంలో నుండి ప్రజలు కోరుతున్నామని పలు అధికారులకు ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని అన్నారు. అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోని వెంటనే సస్పెండ్ చేయాలని చెయ్యని యెడల పలు పార్టీల వివిధ సంఘాలతో ఎంపీడీవో , కలెక్టర్ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేపడుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గండి బుజ్జి బాబు,గండి సత్యనారాయణ,కోటపాటి సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రత మాహొత్సవంలో భాగంగా సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్త కార్యక్రమం

● ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఎంవీఐ యం.శ్రీనివాస్



**జగిత్యాల, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ రోడ్డు భద్రత మాహొత్సవం లో ముగింపు కార్యక్రమము జిల్లాలోని పాత బస్టాండ్ ఆటో డ్రైవర్లతో అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఎం వి ఐ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ పరిమితి నుంచి ప్రయాణికులకు ఆటోలో అనుమతించవద్దని కోరారు ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు రద్దీగా ఉండే ప్రదేశాలలో వాహనాన్ని నెమ్మదిగా నడిపి ప్రయాణికులకు క్షేమంగా గమ్యం వరకు చేర్పించాలని తెలిపారు రహదారి భద్రత జీవితానికి రక్ష ప్రమాదాలను నివారించడం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం వెంకన్న, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సిహెచ్ రామారావు, ఏ అభిలాష్ లు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఆర్టీసీ సూపర్ వైజర్

● ఘనంగా సన్మానం చేసిన నర్సంపేట డిపో ఉద్యోగులు

● శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ





**నర్సంపేట, జనవరి 31(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీ నర్సంపేట డిపోలో 38 సంవత్సరాలనుండి కండక్టర్ నుండి ట్రాఫిక్ సూపర్ వైజర్ వరకు వివిధ హెూదాలలో సుదీర్ఘ కాలం ఆర్టీసీ లో విధులు నిర్వర్తించి నర్సంపేట డిపోలో ట్రాఫిక్ సూపర్ వైజర్ గా పదవీ విరమణ చెందిన దాసి సత్యనారాయణ ని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆఫీస్ సిబ్బంది తో కలిసి మెమెంటో మరియు శాలువా, పూల దండ తో సన్మానం చేసి ప్రత్యేక బహుమతితో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. అనంతరం డిపో సూపర్ వైజర్లు, ఆఫీస్ స్టాఫ్, గ్యారజ్ స్టాఫ్, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి సిబ్బంది మరియు డిపో ఉద్యోగులు అందరు శాలువాలు, పూల దండలు మరియు ఫోటో మేమంటో లతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ మరియు వరంగల్ రిజియన్ నుండి వివిధ డిపో లలో పనిచేస్తున్న సూపర్ వైజర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా దేవాలయాన్ని అభివృద్ధి చేసుకుందాం

● ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**పరకాల, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేవాలయాలు మనిషి మనిషిగా ముందుకు పోవడానికి దోహదపడతాయని, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం పరకాల పట్టణం లోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అందరూ కలిసి సహకరించండి శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి కుల మతాలకు రాజకీయాల కతీతంగా సహకరించాలని కోరారు. పార్టీలకు అతీతంగా ఆలయాన్ని అభివృద్ధి చేసుకొందాం అని,ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులుగా సేవ చేసే అవకాశం స్వయానా భగవంతుడే కల్పించాడని, పరకాల నియోజకవర్గ ప్రజల పైన కుంకుమేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు.

# జర్నలిస్టులకు ఎమ్మెల్యే తీపి కబురు : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

● ఉగాది వరకు జర్నలిస్టులకు ఇండ్లు





**నర్సంపేట, జనవరి 31,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట డివిజన్ జర్నలిస్టులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తీపి కబురు చెప్పారు. ఐజేయు యూనియన్ డైరీని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఉగాది వరకు ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తప్పకుండా ఇండ్లు జర్నలిస్టులందరికీ ఇవ్వడానికి సహకరిస్తానని తెలిపారు. 1973 నుండి ఇందిరాగాంధీ పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నాటినుండి నేటి వరకు కూడా జర్నలిస్టుల కు, పేద ప్రజలకు సహాయ సహ కారాలు అందించడం లో కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ సాటి అన్నారు.-

**ఐజేయు అధ్వర్యంలో సభ్యత్వ నమోదు** వరంగల్ జిల్లా నర్సంపేట ఎంఏఆర్ ఫంక్షన్ హాల్ ల్లో ఐజేయు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదుకర్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కోదాటి గోపాలకృష్ణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రామచందర్ ఆధ్వర్యంలో 100 మంది జర్నలిస్టులకు సభ్యత్వాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్టా దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులు జనస్వామి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలంచ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్, జిల్లా నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కలికోట శ్రీధర్, కందుల శ్రీధర్, ఎండి బాబర్, నిమ్మకాయల నరేష్ ,తరాల రవితేజ, కుక్కమూడి గణేష్ , మోహన్,కిరణ్, జగదీష్,అమరేందర్, స్వామి,ప్రశాంత్,ప్రసాద్ రెడ్డి, రమేష్ ,రాజు హరిప్రసాద్, చంద్ పాషా,శ్రీనివాస్,సోమేశ్వర్,మోహన్ , వికాస్, జనగం ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తోటి ఫోటో గ్రాఫర్‌కు అండగా మేమున్నాం



**ఖానాపూరం, జనవరి 31,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని రాగంపేట గ్రామంలో ఖానాపురం మండల అసోసియేషన్ అధ్యక్షులు ఫోటోగ్రాఫర్ తడుగుల స్వామి వారి తండ్రి ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించెను, శుక్రవారం రోజు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులందరూ స్వామి ని కలిసి పరామర్శించి వారి తండ్రి ఫోటోకు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం ఫోటోగ్రాఫర్ కు అండగా మేమున్నామని ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులలో ఎవరి కుటంబంలో ఏం జరిగినా మా వంతుగా మా ఫోటోగ్రాఫర్ల కుటుంబ సభ్యులకు సహాయంగా ఒక కింటా బియ్యం ఇవ్వడం జరుగుతుందని ఖానాపూర్ మండల అసోసియేషన్ ఫోటోగ్రాఫర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్యామ్, ప్రధాన కార్యదర్శి కుమార్ , ఉపాధ్యక్షులు కిరణ్, ఫోటో గ్రాఫర్ లు రవి,కోటి,రమేష్,ఫరిద్,ప్రవీణ్ కుమార్,రాజు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఇసుక రవాణా ట్రాక్టర్లు

● రెవెన్యూ పోలీసుల భయం లేకుండా పోయింది

● ఇసుక రవాణా ట్రాక్టర్లు నడుపుతున్న మైనర్లు

● రవాణా యజమానులతో అధికారుల కుమ్మకు



**రామడుగు, జనవరి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో రామడుగు శివారు చెక్ డాం నిర్మించిన స్థలం తాటి చెట్ల పైన పక్కన ఉన్న సర్వేనెంబర్510 521 480 383 ల తో పాటు రామడుగు శివారులోని పలు స్థలాలలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెక్ చెక్ డ్యాములు నిర్మించింది.. చెక్ డ్యాముల పక్కనే ఉన్న ప్రాంతాలలో గత వర్షాకాలంలో వరదలు తీవ్రంగా వచ్చిన నేపథ్యంలో రైతులు పండిస్తున్న వ్యవసాయ పట్టా భూములు ఎకరాలకు పైగా కోతకు గురై మట్టి కొట్టుకుపోయింది.. దీంతో వర్షాల వరదలకు కోతకు గురైన స్థలాలలో ఇసుక మేటలు వేశాయి.. దీంతో అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ల యజమానులు అక్రమంగా రాత్రికి రాత్రి ట్రాక్టర్లలో కోతకు గురైన పట్టా భూముల్లోఇసుకను గోతులుగా తవ్వితరలిస్తున్నారు.. దీంతో స్థానిక రైతులు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పలువురు రైతులు గత రెండు రోజుల క్రితం అడ్డుకున్నారు.. స్వయంగా రైతులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు పోలీసులకు అప్పగించిన ఇటు పోలీసులు అటు తాసిల్దార్ ఎవరు కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని రాగం శ్రావణ్ నీలం తిరుపతి రాగం కనకరాజు అనే రైతులు ఆరోపించారు. గత రెండు రోజుల క్రితమే కాకుండా గత కొన్ని నెలలుగా రాత్రి రాత్రి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని అధికారులకు పట్టించిన ఏనాడు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. ఇరిగేషన్ శాఖఅధికారుల అణాలోచిత నిర్ణయం వల్ల చెక్ డ్యాములు కూలిపోవడం వలన పక్కకు ఉన్న వ్యవసాయ భూములు కోతలకు గురై ఎకరాలకు పైగా నష్టపోయామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కోతకు గురైన వ్యవసాయ భూములకు తమకు నష్టపరిహారం ఇప్పించి తమ పట్టా భూములు కోతకు గురైన స్థలాలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ల యజమానులపై పోలీసు రెవెన్యూ శాఖలు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.



# నామకరణ మహొత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, జనవరి 31(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలకేంద్రానికి చెందిన పడాల పర్శరాం – శరణ్య గార్ల కుమారుడు, కూతుర్ల యొక్క నామకరణ మహొత్సవనికి హాజరై వారిని ఆశీర్వధించిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు చట్టాలపై అవగాహన సదస్సు



**గంగాధర, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలో శనివారం ఉదయం కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు ఇక్ఫాయ్ లా స్కూల్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గ్రామ మాజీ సర్పంచ్ లుక్క రాజేశం తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ మరియు ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు ఇక్ఫాయ్ లా స్కూల్ ఆచార్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు కావున సమీప గ్రామాల ప్రజలు ఈ న్యాయ చైతన్య సదస్సులో పాల్గొని చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం







**గంగాధర, జనవరి 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలకేంద్రంలో శ్రీ ఆదిత్య హాస్పిటల్ ని ప్రారంభించిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం రైతుల పంట పోలాల సాగు నీటికై కొడిమ్యాల మైసమ్మ చెరువులోకి నీటిని విడుదల చేయించిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్.మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి: ఎంవిఐ



**రామగుండం,31(పిసీడబ్ల్యూ న్యూస్):** రామగుండంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు చివరి రోజున మోటార్ సైకిల్, కారు షోరూం సిబ్బందితో రామగుండం యూనిట్ కార్యాలయం నుండి మేడిపల్లి సెంటర్ మీదుగా మున్సిపల్ చౌరస్తా వరకు ఎం వి ఐ కే సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో 100 బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, ట్రాఫిక్ సిగ్నల్ లను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునని మద్యం త్రాగి వాహనాలను నడపవద్దని బైకు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితిలో డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ర్యాలీలో పాల్గొన్న వారితో రోడ్డు బధ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో షోరూం మేనేజర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.ద

## బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా శైలజ

**- శుక్రవారం నాడు భాద్యతల స్వీకరణ**



**మేడ్చల్ మల్కాజ్గిరి,జనవరి 31(పిసీడబ్ల్యూ న్యూస్):** బోడుప్పల్ నగర పాలక సంస్థ నూతన కమీషనర్ గా ఎ. శైలజా భాద్యతలు తీసుకున్నారు. జి. ఎచ్. ఎమ్. సి. సంతోష్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఎ. శైలజ బదిలీ మీద బోడుప్పల్ నగర పాలక సంస్థ కు రావడం జరిగినది.ఇప్పటి వరకు కమీషనర్ గా భాధ్యతలు నిర్వహించిన జి. రామలింగం బదిలీ పై భువనగిరి మున్సిపాలిటీ కి వెళ్లడం జరిగినది.

## గద్దర్‌కు కళాకారుల గాన నివాళి



**మంథని,జనవరి 31(పిసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77 వ జయంతి సందర్భంగా మంథని పట్టణంలో కళాకారులు గాన నివాళి జోహార్లు అర్పించడం జరిగింది. శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గద్దర్ సేవలను పోరాటాలను కొనియాడుతూ ఆయన్ను స్మరిస్తూ పాటలు పాడుతూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మంథని వెంకటస్వామి ఢిల్లీ, దుబాస్ శ్రీనివాస్,చిలక సమ్మన్న, పులిపాక భావన, వడ్లకొండ రవి వర్మ, కోట మహేష్, నాగరాజు, మడిపల్లి దేవా, గొరింకల సురేష్, అంజలి,స్వరూప పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ గుండె పోటుతో మృతి...

**చెన్నూర్,జనవరి 31(పిసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా చెన్నూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందిన విషాదకర సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళ్తే.. మామిడి పల్లి కీ చెందిన లచ్చన్న చెన్నూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టే బుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇదే సమయంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు గమనించిన తోటి సిబ్బంది వెంటనే అతన్ని మంచి ర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతి పట్ల పోలీస్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.



# వదినను ఓడించిన సునీల్ రావు నీతి, జాతి గురించి మాట్లాడడం సిగ్గుచేటు

**• నీరాజకీయ జీవిత రక్తమే ముస్లింలు పెట్టిన భిక్ష • ఊసరవెల్లి కంటే వేగంగా కండువాలు మార్చే పొలిటికల్ బ్రోకర్ సునీల్ రావు • గంగుల అవిశ్వాసం పెట్టిస్తాడనే భయంతో ఎంఐఎం ముందు మోకరిల్లిన మాట మరిచావా • ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శ**




**కరీంనగర్, జనవరి 31(పిసిడబ్ల్యూ న్యూస్):** తన రాజకీయ లబ్ధి కోసం సొంత సోదరుడు సుకుమార్ రావు భార్యను ఓడించిన మాజీ మేయర్ సునీల్ రావు నీతి జాతి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, సునీల్ రావు రాజకీయ జీవిత రక్తమే ముస్లింలు పెట్టిన బిక్ష అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ విమర్శించారు. శుక్రవారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలామ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులతో కలిసి గులాం అహ్మద్ తో పాటు అబ్బాస్ సమీ, మేయర్ సునీల్ రావు పై ఫైర్ అయ్యారు. మూలాన్ని మరచిపోయి నిన్న కాక మొన్న బిజెపి కండువా వేసుకొని ఎంఐఎం పార్టీ చరిత్ర తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు జాగ్రత్త అని హెచ్చరించారు. సునీల్ రావు సైకిల్ పై తిరిగిన నుంచి ఫార్చ్యూనర్ దాకా నీ పొలిటికల్ బ్రోకరిసాన్ని బహిర్గతం చేస్తామని, గత ఏడాది క్రితం ఆనాడు మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ నీపై అవిశ్వాసం పెట్టిస్తాడని భయంతో నాలుగు గోడల మధ్య ఎంఐఎం కార్పొరేటర్ల ముందు మోకరిల్లిన మాట మరిచావా అని ప్రశ్నించారు. ఎస్ఎస్సి సర్టిఫికెట్ లో శ్రీనివాసరావు గెజిట్ ద్వారా సునీల్ రావు ఎలా అయ్యాడో తెలియపరుస్తామన్నారు. మొన్నటిదాకా తిట్టిన తిట్లు తిట్టకుండా దెయ్యంలా కనిపించిన బండి సంజయ్ నేడు దేవుడు ఎలా అయ్యాడని, నీకు రాజకీయ ఆశ్రయం ఎవరిస్తే వారిని దేవుడని లేకపోతే దెయ్యమని సంబోధించడం నీ రాజకీయ జీవితానికి వెన్ను దన్నుగా నిలిచిన దివంగత మాజీ మంత్రి ఎమ్మెస్సార్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాజీ ఎంపీ వినోద్ కుమార్ లాంటి వాళ్లకు వెన్నుపోటు పొడిచిన నువ్వు నీతి జాతి లేకుండా ఎంఐఎం పై విమర్శలు చేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. మేయర్ పర్సనల్ ట్యాక్స్ పేరిట కలెక్షన్ బాయ్స్ లను పెట్టుకుని ఏ అపార్ట్మెంట్లలో ఎన్ని ఒత్తుకున్నావో ఏ డాక్టర్ల దగ్గర ఎన్ని వసూళ్లు చేశావు ఆధారాలతో సహా నీ అవినీతిని బయటపెడతామన్నారు. మేము చేసినవన్నీ కేవలం రాజకీయ విమర్శలు మాత్రమే పరసనల్గా వస్తే నువ్వు తట్టుకోలేవన్నారు. పొలిటికల్లీ ఎక్స్పైరీ డేట్ అయినా కచరా రావు బీజేపీలోకి వెళ్లి సెకండ్ పొజిషన్ తీసుకునేందుకే బండి సంజయ్ మెప్పుకోసమే ఎంఐఎం పై విమర్శలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా సంజయ్ ని ఎందుకు తొలగించారో నీవు చేసిన ఆరోపణలు నీకు గుర్తు లేవా.. సంజయ్ బీజేపీలో వన్ మెన్ షో చేస్తూ ఎమ్మెల్యే టికెట్లకు కమిట్మెంట్లు ఇచ్చి అమ్ముకున్నాడని నీవు ఆరోపించలేదా.. పాదయాత్ర పేరుతో రాష్ట్రంలో లెక్కలేనన్ని డబ్బులు ఎవరు వసూలు చేశాడని నువ్వు అనలేదా అని ప్రశ్నించారు. కేవలం బిజెపి కండువా వేసుకున్నంత మాత్రాన నువ్వు చేసిన విమర్శలు మరచిపోతారని అనుకోవడం నీద్వందనీతికి నిదర్శనం అన్నారు. ఎంఐఎంతో పెట్టుకున్నాడు కాబట్టే కిరణ్ కుమార్ రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ తెరమీద నుంచి కనుమరుగయ్యాడనీ చెప్పారు. భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో ఆర్ఎస్ఎస్.. బిజెపి పాత్ర ఏమిటో దేశ స్వాతంత్ర ఉద్యమానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారి బూట్లు నాకిన ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ చరిత్ర దేశ ప్రజలకు తెలుసన్నారు. దేశంలో ముస్లింలే లేకుంటే బీజేపీ అడ్రస్ గల్లంతయ్యేదన్నారు. ఎంఐఎం పార్టీ చేయాల్సిన పని చేసి చూపించిందని, నన్ను ఎమ్మెల్యేగా ఎంఐఎం ఓడించిందని స్వయంగా బండి సంజయ్ చెప్పిన మాట మాటలు గుర్తుకు లేవా అని ప్రశ్నించారు. బండి సంజయ్ కరీంనగర్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలవడం ఓకళగా మిగిలిపోతుంది తప్ప ఆచరణలో సాధ్యం కాదన్నారు. స్మార్ట్ సిటీ పేరిట కమిషన్ల పేరిట కాంట్రాక్టర్ల వద్ద దోచుకొని దాచుకున్న చరిత్ర సునీల్ రావుదని, అవినీతి అక్రమల పునాదులపై నువ్వు నివాసముంటున్న బిల్డింగ్ నిర్మించావో నగర ప్రజల ఎదుట బహిర్గత పరుస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ముస్లింల అభ్యున్నతి కోసం సెక్యులర్ పార్టీలతో ఎంఐఎం జత కడుతుందని ఇందులో తప్పేం లేదన్నారు. దేశంలో బిజెపి చేస్తున్న అరాచక పాలన పై పార్లమెంట్ వేదికగా గొంతెత్తి నిలదీసిన దమ్ము ధైర్యం కేవలం అసదుద్దీన్ ఓవైసీ కే ఉందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దళితులకు ముస్లింలకు మైనారిటీలకు భద్రత లేకుండా పోయిందని నువ్వే అరిచావు కదా..నీస్వార్థ రాజకీయానికి పదవుల కోసం ప్రాకులాడే నువ్వు నిన్న బిజెపిలో చేరి నేడు ఎంఐఎం ను విమర్శిస్తే సూర్యుడి మీద ఉమ్మి వేసినట్లేనన్నారు. బిజెపి కుట్రలు చేసినా కరీంనగర్లో బిజెపిని మేయర్ కాకుండా అడ్డుకుంటాం ఈసారి కచ్చితంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల మద్దతుతో కరీంనగర్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తామన్నారు. జాతిపిత మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసుల పార్టీలో చేరి దేశ పీడిత తాడిత అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఎంఐఎం పార్టీపై అసదుద్దీన్ ఓవైసీ పై చవాకులు పేల్చితే ఖబర్దార్ సునీల్ రావు నీకు రాజకీయ పుట్టగతులు ఉండకుండా చేస్తామన్నారు. ఎంఐఎం కరుణాకటాక్షాలతో మేయర్ అయిన నువ్వు ఎంఐఎం పై విమర్శలు చేస్తావా నీకు అంత దమ్ము వచ్చిందా బిజెపిలోకి వెళ్ళగానే నీ దమ్మును పటాపంచలు చేస్తామన్నారు.నీ చరిత్ర ఏమిటో నీ తండ్రి తాతల చరిత్ర ఏమిటో ఆధారాలతో సహా బయట పెడతాం అవసరమైతే సిద్దిపేట నుంచి ఎఫ్ఐఆర్ కాపీలను తెప్పించి నువ్వు చేసినటువంటి మంచి చెడులన్నీ బహిర్గతం చేస్తామన్నారు. కమాన్ దాటకుండా ఉండేందుకు మేము ఏమన్నా గాజులు తొడుక్కున్నామా.. నీలాగా పూటకో పార్టీ మారుస్తున్నామా.. నీలా పొలిటికల్ బ్రోకర్ వలె కండువాలు మార్చుతున్నామా లేక ఎవరికైనా వెన్నుపోటు పొడుస్తున్నామా అని ప్రశ్నించారు. రజాకారులు ఈ దేశం విడిచి వెళ్లారని.. వఫాదారులు మాత్రం ఈ దేశంలో ఉన్నారని తెలుసుకోకుండా పిచ్చి ముదిరి పాకాన పడ్డట్లు ఎందుకు అరుస్తున్నావని ప్రశ్నించారు. అవగాహన లేకుండా చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడుతున్న సునీల్ రావును పిచ్చాసుపత్రిలో చేర్పించాలన్నారు.ఎంఐఎం పై విమర్శలు చేసిన నిన్ను వదిలి లేదు.. ఎంతటి తెగింపుకైనా మేం సిద్ధంగా ఉన్నాం దమ్ముంటే మా సవాళ్లను స్వీకరించాలాన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన అవినీతి అక్రమాలపై ఖచ్చితంగా ఫిర్యాదు చేస్తామని.. నీ అక్రమాల పునాదులపై కూడబెట్టిన సంపదను బయటకు తీయిస్తామన్నారు. తక్షణమే సునీల్ రావు నగరంలో టవర్ సర్కిల్ వద్దకు వచ్చి ఎంఐఎం పై విమర్శలు చేసినందుకు, క్షమాపణలు చెప్పి, ముక్కు నేలకు రాసే వరకు విడిచిపెట్టబోమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, నాయకులు ఖమరొద్దీన్, ఇబ్రహీం, ఆతిన, అఖిల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, అలీ బాబా, అజర్ దబీర్, మాజీద్ హుస్సేన్, అంజాద్ ఖాన్, సాజిద్, అబ్దుల్లా ఖాన్, సాజిద్ మాజిద్, ఆసిమ్, షాకిర్ నహ్దీ, మొహసీన్ మొహియుద్దీన్, షకిలొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# విలువ ఎంత కాదువిద్యార్థుల పేరు రాసుంటే వారికి దక్కుతుంది

**• విద్యార్థులు అంటే ఉపాధ్యాయులకు ఎంతో ప్రేమ • ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ రామ్మోహన్రావు**




**తొర్రూరు ప్రతినిధి, జనవరి 31(పిసీడబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయులు విద్యార్థులకు దానధర్మాలు చేస్తున్నారు అంటే వారి పేరు కోసం మాత్రం కాదు, ఈ సంవత్సరం విద్యార్థులు అదృష్టవంతులుగా ఉపాధ్యాయుల చేత వారి వారి కష్టంలో నుండి కొంత భాగం విద్యార్థులకు ఇవ్వాలని రాసి ఉంటే తప్ప అనుకున్న వారికి అవి ఉపాధ్యాయుడు అంటే గొంతు చించుకొని అరవడం కాదు తను నేర్చుకున్న విద్యను మరో విద్యార్థులకి ఒక పుణ్యఫలాన్ని అందిస్తున్నట్లుగా వారు నేర్చుకున్న పాఠాలను విద్యార్థులకు బోధించి ప్రబుద్ధుడిని చేయాలనే లక్ష్యంతో విద్యార్థులకు బోధించి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలని ఆలోచనతో ఉపాధ్యాయుడు చేసే కృషి వస్తువు రూపంలో విద్యార్థులకు దానధర్మాలు ఉపాధ్యాయుల గొప్ప మనసును అర్థం చేసుకున్న విద్యార్థి అయితే నేటి బాలురే రేపటి పౌరులుగా అలా విద్యార్థి ఎదిగినప్పుడే ఉపాధ్యాయుడికి తను బోధించిన పాఠ్యాలను వాటి విలువ అర్థం చేసుకున్న విద్యార్థి తన ప్రాణం ఉన్నంత కాలం ఉపాధ్యాయుడిని గురువుగా తన మనసులోని తలుచుకుంటూ ఈరోజు నేను ఇంతటి వాడిని అయ్యాను అంటే ఆనాటి ఉపాధ్యాయులు నాకు మెయిల్ చేయకపోతే నేను ఇంతటి వాడిని అయ్యేది కాదు అని మనసులో మదన పడుతూ మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆహారాన్ని భుజించేందుకు వీలు కల్పిస్తూ ఉపాధ్యాయులు ప్రతి అన్నం మెతుకులో విద్యార్థుల పేరు లిఖించబడినప్పుడే వారికి ఆ పళ్లెం దానే దానే కా ఉపర్ మే కానేవాలా నాంలికా హై అన్నారు అలనాటి పెద్దలు. టీచర్స్ క్లబ్‌ఆధ్వర్యంలో గోపతండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్లేట్స్ మరియు గ్లాసెస్ లను అందజేయడం అభినందనీయం అనినరసింహుల పేట మండల విద్యాశాఖ అధికారి శ్రీ కె .రామ్మోహన్ రావు అన్నారు. టీచర్స్ క్లబ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో గోపతండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుమారు 5000 విలువగల ప్లేట్స్ మరియు గ్లాసెస్ మరియు పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి శ్రీ రామ్మోహన్ రావు ప్రసంగిస్తూ సేవే పరమావధిగా గోప తండా ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు మధ్యాహ్న భోజనం కి మరియు రాగిజావకి ఉపయోగపడే ప్లేట్లు మరియు గ్లాసులు , విద్యార్థులకు ఉపయోగపడే పరీక్ష సామాగ్రిని అందిస్తున్నటువంటి టీచర్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, మరియు ప్రభుత్వ పాఠశాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ నీ అభినందించారు. నరసింహులపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీ రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని , తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. టీచర్స్ క్లబ్ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంగా పనిచేస్తుందని, ఇప్పటికే టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశామని, ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకై టీచర్స్ క్లబ్ కృషి చేస్తుందని అన్నారు . ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి టీచర్స్ క్లబ్ కృషి చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దనాగరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జానకి సుమన , మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని, టీచర్స్ క్లబ్ వారు బహుకరించిన మధ్యాహ్న భోజన ప్లేట్, రాగి జావా గ్లాస్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లిగోపత0డ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు చంద్రకళ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ వారు మా పాఠశాలను గుర్తించి , మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్లేట్స్, గ్లాస్సెస్ అందించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం మా పాఠశాలలో చదివే విద్యార్థులకు వాటర్ బాటిల్స్ కూడా ఉపాధ్యాయులమే సొంత ఖర్చుతో అందిస్తున్నామని అన్నారు. చింతల సురేష్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ వారి దాతృత్వాన్ని ప్రదర్శించి విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు ఈ సేవా కార్యక్రమాలలో టీచర్స్ క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షులు కొండం నరసింహారెడ్డి, రాయపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు హంగర్ రిలీఫ్ చైర్మన్ తోట రమేష్ , ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు స్వప్న, శ్యామల, అంగన్వాడి టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులందరికీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వారు చేసిన సేవలకి ప్రతి విద్యార్థి కూడా మంచిగా చదివి మంచి మార్కులతో ఉపాధ్యాయులకు మంచి పేరు చేస్తారని తల్లిదండ్రులు కూడా విద్యార్థులతో పాటు వారి పేరు నిలబెడతామని అన్నారు.

# భారీ ఆధిక్యం దిశగా ఢిల్లీ

- కెప్టెన్ ఆయుష్ బదోని కీలక ఇన్నింగ్స్
- దారుణంగా విఫలమైన విరాట్ కోహ్లీ



ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024–25లో భాగంగా రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 96 ఓవర్లలో 7 వికెట్లకు 334 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌తో దేశవాళీ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(15 బంతుల్లో 6) దారుణంగా విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ బదోని(77 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 99) జట్టును ఆదుకున్నాడు. తృటిలో శతకాన్ని చేజార్చుకున్నా.. టీ20 తరహా బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతనికి తోడుగా సుమిత్ మథుర్(189 బంతుల్లో 7 ఫోర్లతో 78 బ్యాటింగ్) రాణించాడు. లోయరార్డర్ బ్యాటర్ ప్రణవ్ రాజ్‌వంశీ(90 బంతుల్లో 7 ఫోర్లతో 39) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సుమిత్ మథుర్‌తో పాటు సిద్దాంత్ శర్మ(15 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం ఢిల్లీ ఆధిక్యం 93 పరుగులకు చేరింది. సౌరాష్ట్ర బౌలర్లలో హిమాన్షు సంగ్వాన్, కునాల్ యాదవ్ రెండేసి వికెట్లు తీయగా.. రాహుల్ శర్మ, అయాన్ చౌదరి, కర్ణ్ శర్మ తలో వికెట్ తీసారు. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లంతా తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ అల్టిమేటం జారీ చేయడంతో 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విరాట్ కోహ్లీ రంజీ ట్రోఫీ బరిలోకి దిగాడు. కానీ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. 15 బంతుల్లో 6 పరుగులే చేసి వెనుదిరిగాడు.హిమాన్షు సంగ్వాన్ వేసిన అద్భుతమైన ఇన్‌స్వింగర్‌ను కోహ్లీ కవర్ డ్రైవ్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బంతిని అంచనా వేయడంలో విఫలమై మూల్యం చెల్లించుకున్నాడు. బ్యాట్‌ను మిస్సైన బంతి.. ప్యాడ్ గ్యాప్ నుంచి దూసుకెళ్లి ఆఫ్ సైడ్ వికెట్‌ను లేపేసింది. ఈ డెలివరీకి కోహ్లీ బిత్తరపోయాడు. నిరాశగా పెవిలియన్ చేరాడు. కోహ్లీ కోసం స్టేడియానికి పోటెత్తిన అభిమానులు.. అతని వైఫల్యంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కోహ్లీ విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ బదోనీ, సుమిత్ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 133 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం ఢిల్లీకి ఆధిక్యాన్ని అందించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రైల్వేస్ 241 పరుగులకు ఆలౌటైంది. ఉపేంద్ర యాదవ్(177 బంతుల్లో 10 ఫోర్లతో 95) శతకం చేజార్చుకోగా.. కర్ణ్ శర్మ(105 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఢిల్లీ బౌలర్లలో నవ్‌దీప్ సైనీ, సుమిత్ మూడేసి వికెట్లు తీయగా.. సిద్దాంత్, మనీ గ్రేవల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

# శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా విధ్వంసకర బ్యాటింగ్





- 182 పరుగులు చేసిన టీమిండియా

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో మ్యాచ్‌లో టీమిండియా 182 పరుగుల పోరాడే లక్ష్యాన్ని నమోదు చేసింది. శివమ్ దూబే(34 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53), హార్దిక్ పాండ్యా(30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 181 పరుగులు చేసింది. రింకూ సింగ్(26 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 30), అభిషేక్ శర్మ(19 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 29)పర్వాలేదనిపించారు. 79 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును 87 పరుగుల భాగస్వామ్యంతో హార్దిక్, శివమ్ దూబే ఆదుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో సకీబ్ మహమూద్(3/35) మూడు వికెట్లు తీయగా.. జేమీ ఓవర్టన్(2/32) రెండు వికెట్లు పడగొట్టారు. బ్రైడన్ కార్స్, ఆదిల్ రషీద్ తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు రెండో ఓవర్‌లోనే బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్ నయా పేసర్ సకీబ్ మహమూద్ ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి కోలుకోలేని దెబ్బతీసాడు. వరుసగా సంజూ శాంసన్(1), తిలక్ వర్మ(0)లను పెవిలియన్ చేర్చిన మహమూద్.. ఆఖరి బంతికి సూర్యకుమార్ యాదవ్(0)ను క్యాచ్ ఔట్ చేశాడు. దాంతో భారత్ 12 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. మరోసారి షార్ట్ పిచ్ బాల్‌ను పుల్ షాట్ ఆడబోయి సంజూ శాంసన్ వికెట్ పారేసుకున్నాడు. తిలక్ వర్మ, సూర్య అనవసర షాట్లతో క్యాచ్ ఔటయ్యారు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన రింకూ సింగ్, అభిషేక్ శర్మ జట్టును నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఆడపా దడపా బౌండరీలు బాదడంతో పవర్ ప్లేలో టీమిండియా 47 పరుగులు చేసింది. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని ఆదిల్ రషీద్ విడదీసాడు. అభిషేక్ శర్మను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో 4వ వికెట్‌కు నమోదైన 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి శివమ్ దూబే రాగా.. రింకూ సింగ్ ఆచితూచి ఆడాడు. అయితే రింకూ సింగ్‌ను బ్రైడన్ కార్స్ పెవిలియన్ చేర్చాడు. దాంతో 79 పరుగులకే భారత్ 5 వికెట్లు కోల్పోయింది. బ్యాటింగ్‌కు వచ్చిన హార్దిక్ పాండ్యా వరుస బౌండరీలతో దూకుడుగా ఆడాడు. శివమ్ దూబే కూడా భారీ సిక్సర్లతో విరుచుకుపడటంతో స్కోర్ బోర్డు పరుగెత్తింది. ఇద్దరూ పోటాపడి బౌండరీలు బాదారు. జేమీ ఓవర్టన్ వేసిన 18వ ఓవర్‌లో భారీ సిక్స్ బాదిన హార్దిక్ పాండ్యా 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ధాటిగా ఆడే క్రమంలో అదే ఓవర్‌లో వెనుదిరిగాడు. దాంతో 6వ వికెట్‌కు నమోదైన 87 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ మరుసటి ఓవర్‌లో వరుసగా రెండు బౌండరీలు బాదిన శివమ్ దూబే..31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అక్షర్ పటేల్(2) ఔటవ్వగా.. అర్ష్‌దీప్ సింగ్ రనౌటయ్యాడు. క్విక్ డబుల్ తీసే ప్రయత్నంలో శివమ్ దూబే కూడా రనౌటవ్వడంతో టీమిండియా 181 పరుగులకే పరిమితమైంది. ఆఖరి ఓవర్‌లో 3 పరుగులు మాత్రమే వచ్చాయి. కాగా నాలుగో మ్యాచ్‌లో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగుతోంది. స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ తుది జట్టులో చోటు కోల్పోయారు. వీరి స్థానాల్లో అర్ష్‌దీప్ సింగ్, రింకూ సింగ్, శివమ్ దూబే బరిలోకి దిగుతున్నారని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. పిచ్ కండిషన్స్, టీమ్ కాంబినేషన్‌లో భాగంగానే ఈ మార్పులు చేశామని స్పష్టం చేశాడు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్.. బౌలింగ్ ఎంచుకుంది. తేమ ప్రభావం ఉంటుందనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. ఇప్పటికే ఈ సిరీస్‌లో మంచి వాతావరణం నెలకొంది. సిరీస్ రసవత్తరంగా సాగుతోంది. గత మ్యాచ్ ప్రదర్శన పట్ల సంతోషంగా ఉన్నాం. మా తప్పిదాలను మేం సరిచేసుకున్నాం. ఆ మ్యాచ్ గెలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. డ్యూ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఈ వికెట్‌పై ఎంతో స్కోర్ డిఫెండ్ చేయవచ్చని చెప్పలేం. తేమ వస్తుందా? రాదా? అనేదానిపై కూడా క్లారిటీ లేదు. రెండు మార్పులతో బరిలోకి దిగుతున్నాం. మార్క్ వుడ్ స్థానంలో మహమూద్, స్మిత్ ప్లేస్‌లో బెతెల్ తుది జట్టులోకి వచ్చాడు.'అని బట్లర్ తెలిపాడు. మరోవైపు ముందుగా బ్యాటింగ్ చేసే సవాల్‌ను స్వీకరిస్తున్నానని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'మా బేసిక్స్ కట్టుబడి ఆడుతాం. గత మ్యాచ్‌లో మేం ఓటమిపాలయ్యాం. ఈ మ్యాచ్‌లో మా ఆట తీరుతో ప్రేక్షకులను అలరిస్తామనుకుంటున్నాం. పిచ్ కాస్త పొడిగా ఉంది. స్కోర్ బోర్డుపై భారీ లక్ష్యం నమోదు చేస్తేనే డిఫెండ్ చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. మూడు మార్పులతో బరిలోకి దిగుతున్నాం. మహమ్మద్ షమీ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ జట్టులోకి వచ్చాడు. వెన్ను నొప్పి నుంచి కోలుకోవడంతో రింకూ సింగ్ బరిలోకి దిగుతున్నాడు. జురెల్ బెంచ్‌కే పరిమితమవుతాడు. సుందర్ స్థానంలో శివమ్ దూబే ఆడుతున్నాడు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లను టీమిండియా గెలవగా.. మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించింది. దాంతో ఇరు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారిం ది. తుది జట్లు:భారత్: సంజూ శాంసన్(కీపర్), అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాద వ్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి.ఇంగ్లండ్: ఫిలిప్ సాల్ట్(కీపర్),చ బెన్ డక్కెట్, జోస్ బట్లర్(కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్ స్టోన్, జాకోబ్ బెతెల్, జామీ ఓవర్టన్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, సకీబ్ మహముద్.



## టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు టీమిండియా

- ఇంగ్లండ్ తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓటమి

అమ్మాయిలు అదరగొట్టారు. మలేషియా వేదికగా జరుగుతోన్నఐసీసీ అండర్ –19 మహిళల టీ20 ప్రపంచకప్ లో భారత జట్టు ఫైనల్ కు దూసుకెళ్లింది. శుక్రవారం (జనవరి 31) ఇంగ్లండ్ తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కాగా ఐసీసీ అండర్–19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. ఇక ఆదివారం (ఫిబ్రవరి 02) జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత జట్టు దక్షిణాఫ్రికాతో అమీ తుమీ తేల్చుకోనుంది. ఇక సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఈ నిర్ణయం విఫలమైందనే చెప్పాలి. ఎందుకంటే ఇంగ్లండ్‌ను భారత్ 113 పరుగులకే పరిమితం చేసింది. దేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ మినహా మరే ఇంగ్లండ్ బ్యాటర్లు రాణించలేకపోయారు. టీమిండియా బౌలర్లు ఆద్యంతం కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 113 పరుగులు మాత్రమే చేసింది . సెమీ ఫైనల్‌లో పరుణికా సిసోడియా తన సత్తా చాటింది. ఇంగ్లండ్ బ్యాటర్లకు మూకుతాడు వేయడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్ లో 4 ఓవర్లలో 21 పరుగులు ఇచ్చి 3 వికెట్లను తీసింది పరుణికా. ఆ తర్వాత ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన చేస్తోన్న వైష్ణవి శర్మ కూడా ఇంగ్లండ్ వెన్ను విరిచింది. 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. ఆయుషి శుక్లా 2 వికెట్లు పడగొట్టింది. ఇక 114 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష 29 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 35 పరుగులు చేసి ఔటైంది. గొంగడి కమలినితో కలిసి 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మరోవైపు బ్యాటింగ్‌లో జి కమలిని రాణించింది. ఆమె 50 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో అజేయంగా 56 పరుగులు చేసింది ఆ తర్వాత మిగిలిన పనిని కమలిని, సానికా షెల్కే విజయం సాధించారు. మొత్తానికి భారత్ 15 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి భారత్ టార్గెట్ ను అందుకుంది. తద్వారా భారత్ వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరింది. ఫైనల్‌లో భారత్ దక్షిణాఫ్రికాతో తలపడనుంది.



# సచిన ఖాతాలో మరో ఘనత

- టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గతంలో ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నాడు. భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న తో పాటు అర్జున్ అవార్డు, ఖేల్ రత్న, పద్మశ్రీ, పద్మ విభూషణ్, మహారాష్ట్ర భూషణ్ తదితర పురస్కారాలు సచిన్ కీర్తి కిరీటంలో చేరాయి. అలాగే, ఐసీసీ, బీసీసీఐ కూడా సచిన్‌ను పలు క్రీడా అవార్డులతో సత్కరించాయి. ఇప్పుడు మరో గొప్ప గౌరవాన్ని అందుకోనున్నాడు సచిన్. శనివారం (ఫిబ్రవరి 1న) అంటే రేపు జరిగే బీసీసీఐ వార్షిక అవార్డు వేడుకలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనున్నట్లు సమాచారం. ముంబైలోని ప్రధాన కార్యాలయంలో జరగనున్న ఈ అవార్డు వేడుకలో బీసీసీఐ సచిన్ టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనుంది. గతేడాది జరిగిన వార్షిక అవార్డు వేడుకలో రవిశాస్త్రి, మాజీ వెటరన్ వికెట్ కీపర్ ఫరూక్ ఇంజనీర్ కల్నల్ %జఖ% నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు. సచిన్ భారత్ తరపున రికార్డు స్థాయిలో 200 టెస్టులు, 463 %ాణ×%లు ఆడాడు. అంటే మొత్తం 664 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో టెస్టుల్లో 15921 పరుగులు, వన్డేల్లో 18426 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీల రికార్డు కూడా సచిన్ పేరిట ఉంది. ఈక్రమంలోనే బీసీసీఐ సచిన్ ను కల్నల్ %జఖ% నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు తో సత్కరించేందుకు సిద్ధమైంది. సికె నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు విషయానికి వస్తే.. సచిన్ కంటే ముందు భారత క్రికెట్‌లోని కొందరు మాత్రమే ఈ గౌరవాన్ని అందుకున్నారు. చివరిసారి అంటే 2023లో టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రికి ఈ అవార్డు లభించింది. అతని కంటే ముందు లాలా అమర్‌నాథ్, సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే, కెఎన్ ప్రభు, హేము అధికారి, సుభాష్ గుప్తే, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ కూడా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకు న్నారు. వీరితో పాటు సునీల్ గవాస్కర్, బిబి నింబాల్క ర్, చందు బోర్డే, బిషన్ సింగ్ బేడి, ఎ వెంకట రాఘవన్, ఇఎఎస్ ప్రసన్న, బిఎస్ చంద్రశేఖర్, మొహి ందర్ అమర్‌నాథ్, సలీం దురానీ, అజిత్ వాడేకర్, కపిల్ దేవ్, దిలీప్ వెంగ్‌సర్కర్, సయ్యద్ కిర్మాణి, పద్మాకర్ గోయల్, రాజిందర్ గోయల్ కె. ఫరూక్ ఇంజనీర్‌కు సికె నాయుడు అవార్డు లభించింది.

# సుష్మాస్వరాజ్ కూతురిని కలిసిన తండేల్ టీం




టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్. చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా బన్నీవాసు అండ్ తండేల్ టీం దివంగత మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్‌ను కలిసింది. ఇంతకీ వీరంతా ఎందుకు కలిశారో తెలుసా..? 2017-2018 కాలంలో పాకిస్థానీ జైళ్లలో చిక్కుకుపోయిన మత్స్యకారులను వెనక్కి తీసుకురావడంలో మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కీలక పాత్ర పోషించారని తెలిసిందే. సుష్మా స్వరాజ్ చిరస్మరణీయ సేవలను గుర్తు చేసుకుంటూ తండేల్ టైటిల్ కార్డ్స్‌లో ఆమె పేరును షేర్ చేసేందుకు అనుమతిచ్చిన బన్సూరి స్వరాజ్‌కు ధన్యవాదాలు తెలియజేసింది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ప్రియాంక చోప్రాకు టాప్ రెమ్యునరేషన్



బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.

# కొత్త స్క్రిప్ట్ రెడీగా ఉంది : కమల్‌హాసన్ ట్వీట్



కమల్ హాసన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి థగ్ లైఫ్. మణిరత్నం డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో కమల్ హాసన్‌ను ఓ రిపోర్టర్ మీ నెక్స్ట్ ప్రాజెక్ట్ విక్రమ్ 2 గురించి చెప్పాలని అడిగాడు. అయితే విక్రమ్ 2పై కామెంట్ చేయకుండా.. నేను మరొక స్క్రిప్ట్ సిద్ధం చేశానన్నాడు కమల్ హాసన్. అంతేకాదు ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి కూడా వెళ్తుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. మరి కమల్ హాసన్ ఎలాంటి కథ రెడీ చేశాడు.. ఇంతకీ ఈ మూవీని స్వయంగా నటిస్తూ.. కమల్ హాసనే డైరెక్ట్ చేస్తాడా..? వేరే వారికి దర్శకత్వ బాధ్యతలు అప్పగిస్తాడా..? అనేది మాత్రం సస్పెన్స్ నెలకొంది. థగ్‌లైఫ్ చిత్రంలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్-ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# కలెక్టర్ కాబోయి యాక్టర్ అయింది



డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామేత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు.. రాశి ఖన్నా.అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే...రాశి ఖన్నా 1990 నవంబరు 30న న్యూఢిల్లీలో జన్మించారు. రాశి ఖన్నా మొదటి నుంచి కూడా బ్రిలియంట్ స్టూడెంట్.స్కూల్లో , కాలేజీలో టాపర్. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాశి ఖన్నా,తొలుత ఉద్యోగం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనింగ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం , హిందీ సినిమాలలో నటించారు.ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. 'జోరు','జిల్','బెంగాల్ టైగర్', 'శివం', 'సుప్రీం', 'హైపర్', 'జై లవ కుశ', , 'టచ్ చేసి చూడు', 'తొలిప్రేమ', 'శ్రీనివాస కళ్యాణం' తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది.రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోంది. తెలుగులో పద్దతి కనిపించే రాశి ఖన్నా..బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చిపోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.

# ప్రముఖ నిర్మాత మృతి

ప్రముఖ నిర్మాత మృతితో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ నిర్మాత ఎవరంటే.. అల్లరి నరేష్‌తో 'మడత కాజా', 'సంఘర్షణ' వంటి చిత్రాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్ (54) శుక్రవారం ఉదయం మృతిచెందారు. సినిమాలపై ఇష్టంతో ఓ వైపు కనస్ట్రక్షన్ రంగంలో బిజీగా ఉంటూనే మరోవైపు సినిమాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్. త్వరలో మరో చిత్ర నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్న సమయంలోనే ఆయన అకాల మరణం ఇండస్ట్రీని విషాదంలోకి నెట్టివేసింది. గత కొంతకాలంగా ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఏఐజి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న వేదరాజు.. త్వరలోనే కోలుకుని క్షేమంగా తిరిగి వస్తారని ఆయన సన్నిహితులు, కుటుంబ సభ్యులు భావిస్తున్న తరుణంలో.. సడెన్‌గా ఇలా జరగటం వారందరిలో విషాదాన్ని నింపింది. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. అంత్య క్రియలు శుక్రవారమే జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. నిర్మాత వేదరాజు టింబర్ మృతికి టాలీవుడ్ ఇండస్ట్రీ నివాళులు అర్పిస్తూ.. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నారు.



# భారీ అంచనాలను పెంచుతున్న వీడి-12



లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు.